# చిత్రప్రభ



- హిట్ టాక్‌తో దసరా బరిలో..
- సక్సెస్ మీట్ ఏర్పాటు చేసిన చిత్ర యూనిట్
- సుదీర్ఘంగా ప్రసంగించిన నటసింహం బాలకృష్ణ

## శ్రీలీల టాలీవుడ్ కి దొరికిన అదృష్టం

### థియేటర్లలో సందడి చేస్తున్న భగవంత్ కేసరి

నటసింహం బాలయ్య నటించిన లేటెస్ట్ మూవీ భగవంత్ కేసరి.. దీనిని యంగ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 19న గ్రాండ్ గా విడుద లై పాజిటివ్ టాక్ తో దూసుకుపోతోంది. దీనితో చిత్ర యూనిట్ సంబురాలు చేసుకుంటున్నారు. దీంతో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది భగవంత్ కేసరి మూవీ టీమ్. సెల బ్రేషన్స్ లో బాలకృష్ణ, శ్రీలీల, అనిల్ రావిపూడి, థమన్ తో పాటు చిత్ర నిర్మాతలు, సినిమా కోసం పనిచేసిన చిత్ర యూనిట్ మొత్తం హాజరయ్యారు. ఈసినిమా గురించి బాలకృష్ణ మాట్లాడుతూ.. ప్రేక్షకులకు, చిత్ర యూనిట్ కి బాలయ్య దసరా శుభాకాంక్షలు చెప్పారు. సినిమాకు ప్రేక్షకుల నుండి వస్తున్న ఆదరణకు కృతజ్ఞతలు తెలిపాడు.

దర్శకుడు అనిల్ రావిపూడి విభిన్నమైన కథలు తెరకెక్కిస్తున్నారు. ఎంత ఎదిగినా కూడా ఒదిగి ఉండే మనస్తత్వం ఆయనద న్నారు. ఇగ సంగీత దర్శకుడు థమన్పై బాలయ్య ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. థమన్ సూపర్ ఫిగర్. మా కాంబినేషన్ ఎలా ఉంటుందో మీకు తెలుస న్నారు. థమన్ మ్యూజిక్ ఇస్తే థియేటర్లలోని ఊపర్స్ కూడా బద్దలైపోతున్నాయి. ఇక కాజల్ విష యానిక కొస్తే.. చందమామ కాజల్ గుండ్రని చేప కళ్ళతో యూత్ ని చాలా కాలం ఆకట్టుకుంది.. పెళ్లి చేసుకొని చిన్న గ్యాప్ తీసుకుంది. మా చిత్రంతో సత్యభామలా మళ్ళీ రీఎంట్రీ ఇచ్చింది. ఆమె నటన గురించి ఎంత చెప్పినా తక్కువే అన్నారు. ఇక విజ్జి పాప శ్రీలీల గురించి ప్రత్యేకంగా మాట్లాడారు బాలయ్య.చిలిపితనం అలాగే అద్భుతమైన పెర్ఫార్మన్స్ అలరిస్తున్న శ్రీలీల విజ్జి పాప వంటి రోల్ చేయడం చేయడం గొప్ప విషయం.సినిమాలో శ్రీలీల అద్భుతంగా నటించింది. శ్రీలీల టాలీవుడ్ కి దొరికిన అదృష్టం అని చెప్పుకొచ్చారు బాలయ్య.

## అందాల నిషా




సుకుమారుడు, సోలో, ఏమైంది ఈ వేళ.. సినిమాలో హీరోయిన్‌గా నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది నిషా అగర్వాల్. ఇప్పుడు ఈ అమ్మడు ట్రెడిషనల్ డ్రెస్సుల్లో దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి.. ఇటు పొట్టిపొట్టి డ్రెస్సులు, మరో వైపు ట్రెడిషన్ లుక్స్ తో కుర్రకారును ఆకట్టుకుంటుంది ఈ ముంబాయ్ ముద్దుగుమ్మ.. మొత్తం మీద తన అందాల ఆరబోతతో సోషల్ మీడియాను షేక్ చేస్తుంది ఈ బ్యూటీ క్వీన్.






## రేణు రీ-ఎంట్రీ! మెప్పించేనా!

### బద్రీ.. జాని లాంటి హిట్ మూవీస్‌లో హీరోయిన్‌గా నటించిన రేణు దేశాయ్..

రేణు దేశాయ్ కొన్నేళ్ల క్రితం మరాఠీలో దర్శకుడిగా పరిచయమైన తర్వాత సినీ పరిశ్రమలో చురుకుగా ఉన్నారు. తరువాత, ఆమె తన తొలి చిత్రాన్ని తెలుగులో ప్రారంభించాలని ప్రయత్నించింది, కానీ కొంత నిరాశ కు గురిచేసింది. ఆ తర్వాత నటనపై దృష్టి పెట్టింది. గతంలో తన నటనతో ప్రేక్ష కులను ఆక ట్టుకుంది. తెలుగులో బ ద్రి, జాని లాంటి హిట్ కొట్టి తెలుగు ప్రేక్ష కులకు దగ్గరయిన ఈమె.. చాలా కాలం తరువాత మళ్లీ నటనపై రేణు దృష్టి సారించింది. ఈతరం ప్రేక్షకులను మెప్పింస్తుందా లేదా అనేది చూడాల్సిందే.. వివ రాల్లోకి వెళితే.. మహేష్ బాబు 'సర్కారు వారి పాట'ని తిరస్కరించిన తర్వాత, రేణు "టైగర్ నాగేశ్వరరావు" చిత్రంతో రీ-ఎంట్రీ ఇచ్చింది. చిత్ర నిర్మాతలు ఆమె పాత్రపై గణనీయమైన హైప్ ని సృష్టించారు. అయితే, సినిమా విడుదలైన తర్వాత, ఆమె పాత్ర కథను పెద్దగా ప్రభావితం చేయలేదని సినీ విశ్లేష కులు అంటున్నారు. ఆమె పాత్ర చుట్టూ కథ తిరుగుతున్నప్పటికీ, రేణు దేశాయ్ పాత్ర, హేమలత, పరిమిత స్క్రీన్ సమయాన్ని కలిగి ఉంది. ఆమె పాత్ర కథాంశంపై పెద్ద గా ప్రభావాన్ని చూపలేదు. ప్రేక్షకుల, విమర్శకుల, ప్రశంసలను పరిగణనలోకి తీసుకుంటే చిత్రం యొక్క ఫలితం ఆమెను ఆశ్చర్యపరిచింది. చాలా కాలం తరువాత మళ్లీ రీ ఎంట్రీ ఇవ్వ డంతో కొంత నటనపై పట్టు పెంచుకుంటే మళ్లీ రాణించగలదని పలువురు సినీ విశ్లేషకులు అంటున్నారు. మొత్తం మీద రేణు చాలా కాలం తరువాత తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆమె ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. మరికొన్ని సినామాలో నటిస్తే రాణిస్తుందని ఫ్యాన్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్త సినిమాలు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నుంచి ఏకంగా రెండు పోస్టర్లు రియ్యాయి. 'ఉస్తాద్ భగత్ సింగ్'లో భారీ సమ్మెట పట్టుకుని పీకే సీరియస్ లుక్ లో ఉన్న పోస్టర్ ఫ్యాన్స్ లో పూనకాలు తెప్పిస్తుంది. అలాగే 'ఓజీ' నుంచి పవన్ కళ్లలో రౌద్రాన్ని ఓ రేంజ్‌లో హైలైట్ చేసారు.




మెగాస్టార్ చిరంజీవి, బింబిసారా దర్శకుడు వశిష్ఠతో చిరు 156 ప్రాజెక్ట్ ప్రారంభమైంది.. ఇందులో ముగ్గురు హీరోయిన్స్ నటిస్తున్నారు. పంచభూతాలను కలుపుతూ మూడు లోకాల చుట్టు తిరిగే కథగా ఈ సినిమా ఉంటుంది.







యంగ్ టైగర్ ఎన్టీఆర్ 'దేవర' పోస్టర్ అంతే క్యూరియాసిటీని రెట్టింపు చేస్తుంది. టైగర్ చేతి పిడికిలో రింగులు తిరిగిన చురకత్తి చాలా స్టైలిష్ గా ఉంది. ఈ కత్తి 'డి 'అనే కోడ్ ని డీకోడ్ చేస్తుంది. అంటే 'దేవర' టైటిల్‌ని హైలైట్ చేయడం.







పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న 'సలార్' రిలీజ్ దగ్గరపడుతోన్న నేపథ్యంలో దసరా సందర్భంగా భారీగా కత్తులు.. కటార్లు ఉన్న ఓ పోస్టర్ నే ప్రత్యేకంగా రిలీజ్ చేసారు. అందులో ఎక్కడా డార్లింగ్ ని చూపించకుండా కేవలం స్టైలిష్ కత్తుల్నే హైలైట్ చేసారు. పోస్టర్ ఇంట్రెస్టింగ్‌గా ఉంది.

సూపర్ స్టార్ మహేష్ 'గుంటూరు కారం' నుంచి ఫస్ట్ సింగిల్ త్వరలో రాబోతున్నట్లు దసరా సందర్భంగా ప్రకటించారు. చితకొట్టిన గుండాల్ని కారు ట్రంక్‌లో కూర్చుని బీడీ వెలిగిస్తున్న పోస్టర్ ను మహేష్ బాబు స్వయంగా పోస్ట్ చేశారు.

